చిన్నారిలోకం

అంజీ అల్లరి

శ్రీ మద్దులూరి రామకృష్ణ

అంజీ చేసే అల్లరికి అంతేలేదు. వేసైనా రుచు కాళ్ళు ఒకచోట ఉంచిన పాపానపోడు. అల్లరికి వాడిది పెట్టింది పేరు. వాడికొంటె తనానికి కొసరేవుండదు. రోజూ వాడిపైన ఇరుగు పొరుగు ఇళ్ళవాళ్ళు చెప్పే చాడీలు కుప్పలు తెప్పలు. ఎంత గోలచేసేవాడో అంత చురుకైన అబ్బాయి. కోపంతో కొట్టవచ్చిన వాళ్ళను బులబూచికంమాటలు చెప్పి నవ్వువచ్చేటట్లు చేసేవాడు పిల్లగుంపుకు ఉసిగొలిపి దేవుడగుండపై వానరమాకతో దండెత్తే వాడు. పండ్లచెట్లు బిరబిరా ఎక్కి పండ్లు అన్నీ దులిపేవాడు ఎవరన్నా అడిగితే దేవుని విగ్రహములు మేదుంటే ఆ ఆంజనేయస్వామిక ఎంతో ఇష్టం ఆ సామి ప్రసాదం ఎంతో రుచిగిస్తే అంత భక్తి అని పెద్దలందరూ చెప్పుతూ ఉంటారు ఎందుకైనా మంచిదని వీలున్నప్పుడల్లా సంచు దారికే గుళ్ళో ఆచార్యులకు పంగనామాలు పెట్టేవారు మిత్రబృందానికి తుపీదయిస్తూ ఇలాంటి పనులు బోరుగా సాగించి మెచ్చుకోళ్ళు అనిపించుకోవాలని హుషారు కబుర్లు చెప్పేవాడు ఎవరైనా జట్టులో మందమతిగా ఉంటే ఉత్సాహం రగిలించి జిడ్డువదలకొట్టేవాడు వీడంత గొప్పవాడని ఊహించే కాబోలు పుట్టిన పదుకొండోరోజునే 'అంజీ' అని ముద్దుగా పేరు పెట్టారు వైగా ఆంజనేయస్వామి, వారి యింటి ఇలవేలుపు.

ఆ చిన్నోడు చేసే కొంటెపనులు ఊరివాళ్ళంతా కథలల్లి చెప్పుకొని విరగబడి నవ్వుకునేవారు ఒకనాడు రచ్చబండవద్ద ముచ్చటలాడుకొన్న వాడి కథలలో ఇదొకటి.

అంజిని అడుపుజిల్లలో ఉంచాలని అరచి అరచి వాళ్ళ అమ్మనోరు కాయకాచింది. వాడిసంతి ఆమెకు గొప్ప తీరని సమస్య అయికూర్చుంది ఏ క్షణాన ఎవరు కొంపమీదకు తగిదాకు వస్తారో అని ఆమె గుండె దడదడ లాడేదట. చిన్నతనాన వాడు అంటే ఎంత గారాబమో ఇప్పుడు అంత దిగులు

ఒకనాడు గామా అంత గొప్ప వస్తాడు కావాలనుకున్నాడు అంజి ఇక బుర్ర అరిసేటట్లు ఆలోచించాడు కడకు ఒక ఆలోచన తట్టింది "హై వీర హనుమాన్" అంటూ లంగోటా బిగించి కిట్టాడు, గదిలో నిలువెత్తు అద్దం ముందు కసరత్తు చేయ మొదలు పెట్టాడు రొప్పొ వచ్చిందాకా దండేలు' బస్కీలు ఊ ఊ ఊ ఊ అంటూ తీశాడు. అలుపు వచ్చింది. ఇంతటితో నేనిలిపితే కిండలు ఎట్లా తిరుగుతయి అని లాడ తిప్పనారంభించాడు ఓపిక తెగ్గింది కాని దీక్ష వదలదలచలేదు మొదట మెల్లగా త్రిప్పి క్రమంగా దారిచేశాడు. దాని బరువుకు తట్టుకోలేకపోయాడు లాడీ కాస్తజారి అద్దంమీద పడింది అద్దం ముక్కచెక్కలయింది అంజిఅమ్మకు ఏనాడూ రానంతకోపం వచ్చింది గుడ్లు ఉరిమిచూచింది అంజినెత్తిన పిడుగులు పడ్డంత పనయింది కోపం ఎంత దిగిమ్రింగినా ఆగటంలేదు మూల కూర్చొని ఏడ్చింది ఏమిచేస్తే చుట్టుకు అద్దం అతుకుతుందా కాని ఆమె మనస్సు కుదుటపడేలేగా వాడి వీపు విమానంమోత వాళ్ళ నాన్నచే మోగించాలని పట్టుపట్టింది ఆమెను ఇంటికిరాగానే వాడు చేసినపనికి బుద్ధిరావాలంటే మంచి చింతబరికె తీసికొని వాడిని బాదించితే తప్ప లాభంలేదని ఆ క్షణాన ఆమెకు అనిపించింది.

పిట్టలు గూళ్ళకు చేరుతున్నాయి అంజి నాన్న యింటికి వచ్చాడు రోజూ నవ్వుతూ కులాసా కబుర్లు చెప్పుతూ ఎదురుగా ఆమె వచ్చేగా ఈనాడుఅట్లా కాదు కాస్తకోపంతో కందగడ్డలాగా మొఖం వేసుకొని ఎరుపైంది రుసరుస లాడుతూ పిల్లాడి మీద ఫిర్యాదు చేసింది పాంతం విన్నాడు ఆమెను కుదుటపరచ లేదు "ఏరా తెలియక చేశాడు చెప్పు జారిపుటుందిపాపం, అద్దంపగలగొట్టాలని ఎవరికన్నా వస్తుందా" అన్నాడు

తున్నానని ఆమెను నమ్మించాలని ఆయన ప్రయత్నం ముచ్చుకు దెప్పి ఎట్లా తిగులుతుందో చూస్తా మని అంజి నాన్న పూనుకున్నాడు పెద్ద మంచంపైన పరుండాడు. దాని పైకొబ్బరిపరుపు పరిచాడు చింత పరికెను తిన కట్టుకొద్ది పరుపుపై బాదాడు. ఒక్కొక్క చెత్తం తీసికొని పరుపుమీద కొట్టుతూ ఉన్నాడు లావాటిచెత్తం బయటయ మని రోదచేస్తూ పరుపుతాకింది వెంటనే తునాతునకలైంది. కనుక అలాంటి చెత్తాలు దెబ్బకొట్టటానికి చనికిరావని తేల్చేశాడు ఇట్లా రకానికి ఒక చెత్తంతో బాది చూశాడు అవి రకరకాలయిన ఫలితాలనిచ్చినయి దూరంగా వంటయింట్లో అన్నం వండుతున్న ఆమె నిజంగా ఎల్లాడి తాట వలిచేస్తున్నాడని లోలోన దిగులుతో కుమిలిపోతున్నది అయినా ఆడతప్పరాదని, అన్నమాట తీసికోలేక ఇంత జరుగుతున్నా అవతలకు అడుగు పెట్టలేదా తల్లి

పరుపుపై బాది బాది చేతులు నొప్పులు పుట్టాయి అన్నమాటేకాని ఒక చెత్తం ఆయనకు నచ్చలేదట ఆఖరుకు ఒక టి తేల్చుకున్నాడు. జాస్తిపొడుగు, బాగాలావు, తేలికగా వుండే చెత్తం అయితే మంచి ఊపుయిచ్చి బాగా దెబ్బతగులుతుందని తెలుసుకున్నాడు అలాంటిది అందులో ఒక్కటిలేదట

తండ్రీ, కొడుకులు మంచి చెత్తం కోసం తలమునక ఆలోచిస్తున్నారు ఇదంతా తన పెండ్లికి ఏర్పాట్లు అన్న సంగతే మరచిపోయాడు అంజి. దెబ్బలు తినేది, తినే అనే గమనమే అతనికిలేదు. "మూల ఉన్న పొన్నుకర్ర అయితే బాగా దెబ్బతగులుతుంది నాన్నా" అని ఉపాయం చెప్పాడు నాన్న "అబ్బో! అంతగట్టి కర్రా! మనిషి వీపు విరగగొట్టుతుంది" అన్నాడు ఆయన "అయితే కందికట్టతేనా" అన్నాడు అంజి అదేం లాభం లేదన్నాడు ఆయన

ఇద్దరూ కలసి ఆలోచించారు, ఆలోచించారు "బల్లమీద పేము చెత్తం అయితే మన పని పూర్తవుతుంది నాన్నా" అన్నాడు ఏదో గొప్ప సంగతి కనుగొన్నాననే ఆనందంతో "అయితే చూస్తావిప్పి ఆపేము చెత్తం తీసికొనిరా, అంజీ" అని నాన్న హాలులోకి పంపాడు. అంజి హడావుడి హాలులోకి అడుగు పెట్టడం తల్లి చూచింది. "ఏమిరా! నాయనా!! ఏమిటా తొందర, ఎక్కడకు బిరబిరా పరుగెత్తుతున్నావు" అంది చింతబరికెలతో అయింది ఇక పేము చెత్తంతో ప్రయోగించాలంటున్నారు నాన్న అంటుకని చొక్కా విప్పేసి పేము చెత్తం తీసికొనివెళ్ళి త్వరగా దెబ్బలు తిందామని పరుగెత్తుతున్నా అన్నాడు అంజి "ఇక చాలులే తండ్రీ!" ఆ దెబ్బల మోతకు నా గుండెలు ఉర్రబట్టాయి" అన్నది అంజితల్లి. "ఆఁ, కాదు అమ్మా అడ్డెట్లావుంటుందో చూడాలి? పేరం తీసికొని రమ్మన్నారు. నాన్న మాటకు ఎదురుచెప్పరాదు అమ్మా" అన్నాడు అంజి

పేము చెత్తంతో అంజి గబగబా నాన్న ఉన్న గదిలోకి ఉరికాడు. గది తలుపులు గొళ్ళం గట్టిగా వేశారు ఆ పేము చెత్తం తీసికొని ఈసారి మరీ మోతపుట్టేటట్లు ఎరుపై బాదుతున్నారు ఆ మోతవిని తట్టుకో లేకపోయింది ఆమె ఎక్కడ వంట అక్కడే వదలి వేగం గదివద్దకు తోసుకుంటూ వచ్చి తలుపు తట్టింది. "తలుపు తియ్యండి" అన్నది కొంపలు అంటుకుపోయినన్నంత ఆందోళనతో "ఆగు, ఇంకా పేము చెత్తంతో బాదటం పూర్తి కాలేదు" అన్నాడు అంజితండ్రి ఉండబట్టలేక బిగ్గరగా ఏడవడం మొదలుపెట్టింది "చాలు లేవయ్యా, బిడ్డను చావచితకా కొట్టుతున్నావు ఇక వాడేమన్నా బతుకుతాడా," అని టకటకా తలుపు తెరిచిందాకా కొట్టుతూనే ఉన్నది ఆమె తాకిడికి తలుపు అందులు కదిలాయి తప్పనిసరి అయి ఆయన తలుపు తీశాడు చీడేస్తూ దిగులుదిగులుగా ఆమె గదిలోకి అడుగుపెట్టింది తన కళ్ళు తానే నమ్మలేకపోయింది. కళ్ళు ఒకటేమయిన చిరకొంగుతో తుడుస్తూ కలా, నిజమాఅని బిడ్డవీపువంక చూస్తున్నది "పరుపువా - అంజి ననుకొని గాభరాపడ్డా - మంచిపనే చేశారు. లేకుంటే నా అంజి దక్కేవాడేనా-" అన్నది

"అంజికి బుద్ధివచ్చింది అమ్మకోపానికి, నాన్న నిదానానికి వాడు మనసు మారింది ఇకి ఎప్పుడూ కొంటిపనులు చేయను ఒట్టు అమ్మా!" అన్నాడు "నా బంగారుకొండకదూ" అని ముద్దు పెట్టుకుంది అంజివైపుచూచి నాన్న ఆనందంతో చిరునవ్వునవ్వాడు

గేయకథ

బుజ్జిబాబు

శ్రీ అడుసుమిల్లి పూర్ణచంద్రరావు

కలదు వొకచోట, మునియేటి గట్టునందు
కలదు గ్రామము గలదు, కలదు ఒక గుడిసె
వెట్టి ఏనాది వీరాయి దా గుడిసె, చుట్టు గుడిసె
అతని కొక్కడే బిడ్డ, మురిపాల బిడ్డ.

తప్పటడుగుల బిడ్డ ఎడుతు లీస్తుండ
కొసరి కొసరి బాబు బువ్వ తినుచుండ
లాలించి దీవించి పెంచు కన్నతల్లి
మాయ రోగాన చిక్క మరణించె!

చావు పుట్టుక లసలెరుగడా బిడ్డ
పాప పుణ్యాలు పసిపాప డే మెరుగు!
పెద్ద విషయాలతో పాప కేటిపని?
'అమ్మ!' 'అమ్మ' అంటూ తల్లడిల్లినాడు.

ఊయలూపి లాలించు వారేరి?
జోల పాటలు పాడు వారెక్కడ?
చాబిల్లి దిగివచ్చి బువ్వ తినిపించదు
'అమ్మ' 'అమ్మ' అనిన - వీరాయి ఏ మనును?

బిడ్డ తోడిదే లోకమని వీరాయి తలచె
ప్రాణ మెత్తుపెట్టి పోషించి పెంచె నతడు
ఎన్నో గాలిమేడలు కట్టుకొని కడకు వీధి
బడికి పంపె బిడ్డను, ఐదేండుల బిడ్డను.

ముద్దుగా బుజ్జిబాబంటు పేరున్ననూ
'వెట్టాడి కొడుకం'ద్రు లోకు లాతన్ని.
'ఏనాదికి కూడా చదువు కావలెన?'
అంచు ఆడిపోతురు ఊరి పెత్తనదార్లు.

బడికి మొత్తము 'మొదటి వాడుగ' నెగ్గి
పంతులయ్య ప్రేమ చూరగొనెను బుజ్జ.
'కమ్మోరు, రెడ్డోరు' దరికి రానీయనంత
కరువేమి మార్కులకు కష్టపడి చదువంగ!

బుజ్జ బాబును గుండె హత్తుకొని వీరాయి
'పై చదువుకై నేను యత్నింతు' ననెను,
'బిడ్డ గొప్ప చూసుకో తల్లి లేదాయె' ననుకొని
'అన్నిటికి నేనె దిక్కు!' నని కన్నీరొడెను.

మూడు రోజులు ముసురు
మూడు వేళల వాన
వాగు వంకలు పొంగి
వరద క్రమ్మెను నాడు.

మునియేరు బుసబుసా పొంగింది
మిన్ను మన్నేకముగ ఉరవళ్లు పెట్టింది.
ఏటి లంకలు కొన్ని తార్మారు నయ్యె
ఊరిపైబడి వరద ఊడ్చుకొని పోయె!

తోటలన్నీ కూలిపోయె
బాటలన్నీ మాసిపోయె
పైర్లు ఊర్లూ కానవాయె
ఏటి గట్టే రూపుమాసె.
నీటి నున్నా ఇంటి చూరుల
తాచు పాములు చేరుకొన్నవి
అడవిలోని మృగములన్నీ
నడి బజారున కొలువు తీర్చె.

ఏటి నీటిలో ఎన్ని జీవాలు కూలినవో?
ఎవరికైనను వరద చెప్పి వస్తుందా?
విరుల తరుల నెల్ల దొర్లించుకొని వచ్చె వరద
'వీరాయి' ఎప్పుడెటు కొట్టుకొని పోయెనో?

ఎందు కయ్యా బుజ్జి! అలుల రోదింతువు?
మొన్న పట్నంపోయి కలగంటివా నీవు?
'ప్యారయ్యా' నని పట్నం చూడబోతివీ!
ఇంతలో ఇంతగునని తెలియ లేవు కదా?

ఊహ తెలియక ముందె నినుబాసె తల్లి
ఊహ తెలిసిన వయసున పోయె నీ తండ్రి
వరద తీసిన ఆ సెలయేటి నడుగుమా!
'నాన్న నెక్కడికి ఎత్తుకొని పోతివే?' అని.

నీ కన్నుల నీరు తుడువ రారెవ్వరు
నీ చదువుకై దయచూప రెవ్వరు
అడిగి అడిగి వేసారితివా తుదకు!
ఆలింపరు కద నీ విషాదగాథలను!

బుజ్జిబాబు చేయునది లేక, ఆశమాలి
గొడ్డుకావరివృత్తి చేబట్టితివా?
పశువుల మళ్ళించి, ఏట ఇసుకపై
వ్రాయుచుందువా పాత చదువులెల్ల?
చెరిపి వ్రాయుచుందువు సదా ఏగో
పాటలు! పదములు! కథలు! గాథలు!

* * *

బాలలారా! పరిహసింపకు డాతని
ప్రేమామృతము చిల్లి దరిజేర్చుకొనుడు.
'కలిమి లేములు కులగోత్రములు మనకేల?'
'బాలలందరము ఒక్కటే, ఒక్కబ్రతుకె!'
అనుచు చల్లగా చెప్పుడాతనికి మీరు!

'ఊహాచిత్రణ!'

పిల్లల రాజ్యాంగం

శ్రీ "పురాణం"

[ఇదొక చమత్కారమైన ఊహా చిత్రణ. కథకానిఈ కథలోచాలమంది ఉలికిపడే విషయాలు కనిపిస్తాయి. ఐతే, ఇది ఊహా చిత్రణ కనక ఎవరూ ఉలికిపడనక్కరలేదు. ఇలా జరుగుతుందిసుమా అని ఎలా చెప్పడానికివీల్లేదో, అలాగే ఇలా జరగలేదని చెప్పడానికి వీల్లేదు.

ఏమయితేనే, పిల్లల తరఫున వకాల్తానామా తీసుకొని ఈయన గొప్ప అలజడి కలిగిస్తున్నందుకు ధన్యవాదాలు చెబుదాం ఏమంటారు.?]

అపరాధుల వైపునుంచి కలకలం వినవచ్చింది

న్యాయ పీఠంనుంచి తీర్పు యిలా వచ్చింది.

'బాధ్యతల్లేకుండా పిల్లల్ని కనెయ్యటం పోషించలేని అసమర్థతవరకూ తల్లులూ, తండ్రులూ నిందార్హులు ఆపైని పరిస్థితులికీ, అరాచకానికీ మంత్రుల్నీ పాలకుల్నీ విచారిస్తున్నాం' మంత్రులూ, పాలకులూ బోనులో కెక్కి నిలబడ్డారు

మంత్రులూ - పాలకులూ!

నల్లపరికిణీ అమ్మాయి అభియోగాన్ని తెచ్చి చదివింది.

'మీరంతా దేశాన్ని పరిపాలిస్తున్న పెద్దలు మాకోసం మీ రెంచేశారని అడుగుతున్నాం ఏటా అనేకమంది పసిపిల్లలు పరిధైన, వైద్యం పోషణలేక చనిపోతూంటారు. మమ్మల్ని పసిపిల్లలుగా మీరే జాగ్రత్త తీసుకుని పోషించాలి. మాలో ఎవరికీ ఆహారలోపం, వైద్యలోపం జరక్కుండా చూడాలి మాకోసం ప్రత్యేకంగా ఆట్టహాలాలు, స్కూళ్ళు, బస్సులు యివ్వాలి అసలు మీరు రాజ్యాన్ని పరిపాలించేది ఎవరికోసం? నిర్బంధ విద్యావిధానం అమలులోకి తీసుకురావాలి కాని మీలోమీరే కొట్లాడుకొంటున్నారు. మీరు మనుష్యుల్లోనే చాలా తేడాలు పెంచేశారు ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ, ఒకరు స్వతంత్రులు, వొకరు బానిసలు, వొకరు నలుపు, వొకరు తెలుపు - మీరు మాట్లాడే భాషను సౌకర్యంకోసం వాడుతున్నామని కూడా అనుకోరు. ప్రతి చిన్నవిషయం కూడా మీకు చాలా పెద్ద అవరోధాన్ని కలిగించి కిలిగు, ఒకరివద్ద ఎక్కువగా మురిగిపోతున్న వస్తువును రెండవవారికి లేనప్పుడుయివ్వరు సమంగాపంచుకోలేరు, సుఖంగా జీవించలేరు చాలా మంచివాళ్ళనైతం మీరు కాల్చి చంపుతారు ఆయుధాలమీద మీకు యింకా విశ్వాసంవుంది. శాస్త్రవిజ్ఞానాన్ని పెంచుకుని మేము అధికులమని విర్రవీగుతున్నారు ఇంతి విశాలమైన విశ్వంగు ప్పిల్లో యిముడ్చుకోగలిగామని సంతోషిస్తున్నారు. కాని మీ సంకుచితత్వాలతో, ద్వేషాలతో, అసూయాస్పర్థలతో 'మనిషిగా విశాల హృదయులుగా వొక్క మెట్టు' కూడా ముందుకు పోలేకపోతున్నారు ఇకి మీరు మా పిల్లలకు ఏం చేయగలుగుతారు? వీగుల్లో అడుక్కునే పుట్టి పిల్లలు, చెట్లకింద వుయ్యాలతో గీసుగ్యారుమని యేడ్చే ఆకలి నిసువులు, రోడ్లమీద మేపు మెంట్లమీద పడుకునే అమ్మాఅబ్బా తెలియని అనాథులు, కాలువల్లో కొట్టుకొచ్చే బొడ్డుకోయని శవాలు, మీ మురికికుండ్లు, పెంటకుప్పలవద్ద పుల్లి విస్తరాకులకోసం ఎందుకో, కుక్కిల్లో ఒకగా పోరాడే హీన దీన మానవులు - వారి సంతతి -

ఈ వ్యవస్థ బాగులేదంటున్నారా?
అవస్థ తెప్పించు లేమంటున్నారా?

మీరు ప్రభువులు, మీరంతా భవిష్యత్తుకు డబ్బు కూడబెట్టడం తెలుసుకున్నారు. ఇప్పు కిట్టకోగలుగుతున్నారు. కాని సరియైన వారసుల్ని తయారు చేసుకోలేక పోతున్నారు. మీరంతా కిబుర్లేగాని ఆచరణలో ఆట్టేపనలేదు కనీసం విద్యనీ, వైద్యాన్నీ 'పుచితంగా అందుబాటులో వుంచలేక పోయారు మీ పిల్లలకు ఈ కారణంగా మిమ్మల్ని బాలవైనికి న్యాయస్థానం దోషులుగా పరిగణిస్తున్నది.

మంత్రులు పాలకుల ముఖాలు ఎర్రగా కందిపోయాయి

అమ్మమ్మలూ, నాయినమ్మలూ!

ఈ వినాణ ప్రారంభమయ్యేసరికి న్యాయస్థానమంతా నవ్వులు, కేరింతలతో క్షణకాలం గల్లంగల్లం వుగ్గుల్లుంది. బొక్కిళ్ళవాళ్ళూ, బోసినోటివారు, పండుజుత్తు వారూ, వంగినడిచేవారూ, 'సీతారామా' అనుకుంటూ బోనెక్కారు.

'మీకేమొచ్చిందర్రా మమ్మల్నిలా అవస్థపెట్టడానికి.'

నల్ల పరికిణీ అమ్మాయి కాగితాలు తెచ్చి చదివింది-

'మీరు చాలా విషయాల్లో పిల్లలతో పోటీలకు వస్తున్నారు మీరు సోమరులు. మీకుపనిలేదు. మీకంటే చిన్న తరంవాళ్ళు కష్టపడి సంపాదించి తెస్తే అందులో భాగస్వాములు.'

ముసలివాళ్ళు కోపంగా యిలా అరిచారు-

'మా బిడ్డల్ను మేం పెంచి పెద్దవాళ్ళను చేసుకున్నాం. తిరిగి వాళ్ళు మమ్మల్ని పోషిస్తే మీరెందుకు దుఃఖపడుతారు?'

న్యాయవాది సముదాయించి చెప్పింది.

'మేం భవిష్యత్తుకు వారసుల్ం. మా హక్కులతో మీరు పోటీలుపడ్డం మేం నిరసిస్తున్నాం'

ముసలివాళ్ళు కోపంగా యిలా అన్నారు

'మేం మీకెంతచేశాం? మిమ్మల్ని, అడ్డాలలో యెత్తుకుని ఎవరు మోశారు? మీకు గోరుముద్దలు కలిపి కాకుల్ని పిల్లుల్ని చూపుస్తూ అన్నంతినడం యెవరు నేర్పారు? మీకు నడక రాకపోతే...మీకు మాటలు రాకపోతే. .మిమ్మల్ని పాటలుపాడి మీతో ఆటలు ఆడి ఎవరు పెద్దవాళ్ళనిచేశారు? జరిగిందంతా మర్చిపోయి ఘోర ముప్పలి తనాన్ని నిందిస్తున్నారా? మీరు చిరకాలం నవనవలాడుతూనే వుంటారా? మీరు ముసలివాళ్ళుకారా? మీరు మీ బిడ్డలపై ఆధారపడరా?'

నల్లపరికిణీ అమ్మాయి యిలా చెప్పింది.

'ఒకరు మరొకరిమీద ఆధారపడ్డాన్ని హక్కుగా మీరు వాదిస్తున్నారు మా పిల్లల రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వమే శిశుపోషణాలయాలు, శిశు సంరక్షణాలయాల ద్వారా పిల్లల పెంపకానికి బాధ్యత స్వీకరించాల్సి వుంటుంది ఇక మీరు సేవలు చేయటాన్ని మేం కాదనటం లేదు గాని మీ పెంపకంలో చాలా దోషాలున్నాయి

'ప్రమాదాల్ని వారించబోయి పిరికితనం, భయం మొదట పిల్లల్లో కెక్కిస్తారు.

'వైద్యం మీకు రాకపోయినా మీరు పిల్లలకు కారాకు కూరాకు వైద్యం చేస్తారు

'దైవము, మతమూ, భక్తి'గురించి పిల్లలకు బోధపర్చలేక అవసరం లేకపోయినా 'మూఢ' నమ్మకాల్ని చిన్నతనంలోనే పనిమెదడ్లో నాటుతారు.

'ఎక్కువ, తక్కువలు, అడమగ విచక్షణ లోకువలు, కులాలు భేదాలు యివన్నీ వుగ్గు పాలతో నూరిపోసి 'యిదీ మన సంస్కృతి' అని మీరు తృప్తిపడుతున్నారు

'మీ పెంపకంలో పిల్లలకు ఎక్కువ హాని వుండటాన్ని యీ న్యాయస్థానం ఎలపరుస్తున్నది'

ముసలివాళ్ళ ముఖాలు నల్లబడ్డాయి. కొందరు గొణుకుకుంటూ యిలా అన్నారు.

'మీరు పిల్లల్ని తల్లీతండ్రికి దూరం చేసి పెంచుతానంటున్నారు అభిమానాలు, అపేక్షలు నశింపవుతాయి. ఎవరికివారే యమునాతీరే.'

'ముందుకుపోయే వాళ్ళను ఆకట్టడానికే మీ ముసలివాళ్ళు పన్నిన వుచ్చులో యీ ఆపేక్ష- అభిమానాలాంటి పిల్లల వ్యక్తిత్వాన్ని పాడుచేయటానికి మీ ఆపేక్షలూ, అభిమానాలూ చాలావరకు తోడ్పడుతాన్ని మా రాజ్యాంగం సూచించి, అసమర్థులుగా బాలలు జీవితంలో తయారు కావటాన్ని నివారిస్తూ యీన్యాయస్థానం ప్రభుత్వమే తల్లి తండ్రుల బాధ్యతల్లో పిల్లల్ని పెంచాలని వాదిస్తున్నది'

(మిగతా 6వ పేజీలో)

జమున

[3 వ పేజీ తరువాయి]

ఊళ్ళో ఘోరాలు నానాటికీ పెరిగిపోతున్నాయి. ఇండ్లూ డా అయిపోయింది. ఇక శరద్రుతువులో పశువులు మేతలేక చచ్చిపోతాయి గ్రామపెద్ద తన తలపాగా జమున కాళ్ళముందు పెట్టి యాచించాడు కుల పెద్ద, గ్రామానికి ప్రాణంవంటివాడు, ఆయనమాట ఖాతరు చెయ్యకుండా వుండేదెలా ?

జమున మౌనంగా వూరుకుంది కొంగుతో కన్నీళ్ళొత్తుని ఏం తోచక గడ్డిపరకలు లాగుతూ కూచుంది.

♦ ♦ ♦

మర్నాడు తాసిల్దారు గారు గ్రామంనుంచి మకాం మార్చేశారు. వెళ్ళేటప్పుడు ఇక ఎవ్వరికీ ఎటువంటి అపకారం జరగదని, అదనపు శిస్తు భారం వుండదని ధైర్యం చెప్పాడు సాగ్రా ప్రజలంతా సజ్జనులు, ప్రభుభక్తి పరాయణులని ఆయనకి అకస్మాత్తుగా అనిపించింది. సుమాస్తా అబ్దుల్ రహిమాన్, దళ్ళ దారు ఘనీటారామ్‌కూడా సంతోషంగా వున్నారు. వాళ్ళు ఎందు కాశేదేదో ముందే పిండుకున్నారు బంట్రోతులు, విళ్ళిజవాన్లు, ఆఖరి వాళ్ళు గుర్రాలుకూడా సంతోషాన్నే ప్రకటించాయి. వాళ్ళవెంట మణు గులకొద్దీ సన్నబియ్యం, కోళ్ళురవాణా అవుతున్నాయి

ఊరి పొలిమేర దాటింతరువాత ఘనీటారామ్ అన్నాడు "అయ్యా! ఖిలాదన్నాకూడా చక్కరుకొట్టేస్తే బాగుంటుందనుకుంటాను. ఆ పేట దూరంలేదు పదికోసులే "

తాసిల్దారు అంగీకారాన్ని తెలిపాడు. గుర్రాలన్నీ అటువైపు మళ్లించారు. ఎత్తయిన పర్వతం నడుస్తున్న గుంపు నిత్యం ప్రజలను దోచుకుంటూ తిరిగే గూండాదండులా కనిపించింది. ఏదోరూపు భారంవదిలి పోతున్నట్టు నిట్టూరుస్తూ గ్రామస్తులు ఆ గుంపువంకచూస్తూ నిలబడ్డారు. వాళ్ళకింకా తాసిల్దారు వెళ్ళిపోయాడని నమ్మకం చిక్కడం లేదు. తిరిగి వచ్చేటప్పుడు మళ్ళీ ఎక్కడ ఖిలాదన్నా పెడతాడో అని గుండెల్లో పీకుతూనే వుంది మళ్ళీ తాసిల్దారు సాగ్రాకు రావటం అంటే గొప్ప ప్రళయం వచ్చిపడిందని అర్థం కాని గూండాలదోపిడీఅయిపోయింది మళ్ళీ సాగ్రాప్రజలు కొత్త పుంజు కొనేవరకూరారు గూండాలబీడారం పర్వత శిఖరాన్ని చేరింది చివరి మెలికలో మాయమై పోయిన తరువాతగాని సాగ్రాప్రజల జడత్వంలో చైతన్యం కలగలేదు. ఎండిపోయిన పెదాలు తడిచేసుకుంటూ కాస్త హాయిగా ఊపిరి పీల్చారు.

సమాజంలో ఐక్యత, సమభావం మచ్చుకయినా కనిపించదు ఒకేవర్గం తన రాక్షసత్వాన్ని ప్రకోపింపజేస్తుంది. దాని ఫలితం మరోవర్గం మీద పిడుగులా పడుతుంది. సాగ్రా ప్రజలు అనుభవించిన ముమ్మరం యిప్పుడు జమున వొంటరిగా ఎదుర్కొంటోంది. తన సహజ సౌందర్యాన్ని, మేలిమికాంతిని, ఆత్మని ఒక గ్రామంకోసం, గ్రామప్రజల సుఖంకోరి ఆహుతిచ్చిన జమున అనే గ్రామప్రజల ఆగ్రహానికి గురి అయింది. తన త్యాగాన్ని అందరూ మెచ్చుకుంటారని భ్రమించింది ఇప్పుడు గ్రామపెద్ద చర్చనీయాంశం జమున త్యాగంకాదు, తాసిల్దార్ని ఆకర్షించిన చంచల సౌందర్యం ఆ సౌందర్యమే లేకపోతే గ్రామానికి యింత అరిష్టం సంభవించేదికాదు కాబట్టి జమునవల్లే యీ దారుణం జరిగింది. ఏదో ఒక శిక్ష విధించాలన్నారు. పెద్దల సమావేశం జరిగింది. తీర్మానంకూడా ఏకగ్రీవంగా ఆమోదింపబడింది ఫలితంగా జమున బహిష్కరింపబడింది ఎవ్వరూ ఆమె గడప తొక్కకూడదు. ఆమె దుకాణంనుంచి ఏ వస్తువూ కొనకూడదు. త్వరలో జమున సాగ్రానుంచి వెళ్ళిపోవాలి ఈబహిష్కారంతోపాటు గ్రామంలో ఒక పెద్దయజ్ఞం జరపాలని నిర్ణయించుకున్నారు ఆ యజ్ఞంలో సాగ్రా ప్రజలందరూ ప్రాయశ్చిత్తం ఒకిపించుకుంటారు. రామదేవి, దులారి, గౌతరి శుద్ధిచేయబడతారు. శివాలయంలో వెయ్యిసార్లు ప్రదక్షిణ జరుగుతుంది ఇక స్త్రీవికారంగాయిచ్చవంటి అనర్థకాలు సంభవించకూడదని సాగ్రా ప్రజలు ప్రార్థిస్తారు.

జమున యీ అత్యాచారాన్ని సహించలేక పోయింది. ఒక అజ్ఞాత భయం, భావ ఆమె హృదయంలో నాటుకున్నాయి. ప్రపంచం నుంచి తనను, తనవుంచి ప్రపంచం వేరు పోయినట్టు బాధపడింది. కొంతకాలం చిక్కుకొక్కుమంటూ ఒంటరిగా శాలాక్షేపం చేసింది జమున కళ్ళల్లో కన్నీరు కనిపించేదు. కుర్రాడిమీద ప్రేమకూడా నశించిపోయింది నీళ్ళ కోసం వచ్చేపొయ్యే స్త్రీలు వినికే మాటలు జమున హృదయాన్ని మరింత గాయపరిచేవి. జమునలో సౌందర్యం, యవ్వనం, మోహం మాత్రం చెక్కుచెదరలేదు కాని లావణ్యం మాత్రం చెరిగిపోయింది ఆత్మ ఏనాడో చనిపోయింది. ప్రాయశ్చిత్తం జరిగే రోజు నీలాకాశాన్ని, పచ్చని పొలాల్ని, రంగురంగు వస్త్రాలు అలంకరించుకున్న స్త్రీలనిచూసి తల్లడిల్లిపోయింది తన ఆవేదన ఆపుకోలేక గ్రామపెద్ద కాళ్ళమీదపడి ఎనకూ ప్రాయశ్చిత్తం జరపమని ప్రాధేయపడింది గ్రామపెద్ద జమున మొహమైనా చూడకుండా మౌనంగా తిరిగేశాడు

పగలంతా యజ్ఞం జరిగింది. అంతా కలిసి వచ్చిరాని సంస్కృత శ్లోకాలు వల్లించారు. హవన కుండం నుంచి కమ్మనిపొగ ఆకాశంలో అలుముకుంది దేవకి, దులారి, రాకూదేవి పునర్జన్మ పొందారు గ్రామప్రజలంతా ప్రాయశ్చిత్తం చేయించుకున్నారు మొక్కజొన్న పిండి, వెల్లంతో తయారయిన హల్వా ప్రసాదంగా పంచిపెట్ట బడింది అందరూ ప్రసాదాన్ని అందుకున్నారు. కాని జమునగురించి ఒక్కటైనా అడిగిన పాపాన పోలేదు.

సాయంత్రం శివాలయంలో ప్రదక్షిణ జరిగింది శంఖాలు పూరించి హారతి పట్టారు. వాళ్ళు తతంగం పూర్తి అయి తలుపులు మూసి వెళ్ళిపోయింతరువాత జమున శివాలయం దగ్గర కొచ్చింది అక్కడ ఎవరూ లేరు. తలుపు తెరిచి లోపలి కెళ్ళాలని ప్రయత్నించింది కాని ధైర్యం చాల్లేదు చీకటులు జడిసింది అలాగే నిలబడిపోయింది పడమటి కొండ గర్భంలో దాక్కుంటున్న సూర్యకాంతి దేవదారు చెట్ల మధ్యనుంచి ఆకాశం వైపుకు ఎర్రగా వ్యాపించింది. కొద్దిసేపట్లో ఆ ఎరుపుకూడా మాయమైపోయింది లోయలో పొలాలమీద నలుపు నీలం భయంకరంగా అలుముకున్నాయి జమున సందిగ్ధ సంధ్యలో ఆలయం మూల దాగున్న దేవుణ్ణి దీనంగా వేడుకుంది. తన పాపానికి ప్రాయశ్చిత్తం కోరింది. కాని మూగదేవుడు పులుకలేదు తలుపు వెక్కిరిస్తున్నట్టు అలాగే నిలబడింది. ఆలయం వికటంగా నవ్వింది జమున మనస్సు చిచ్చుకుపుంది గాయపడ్డ అహం బురలుకొట్టింది. శివాలయం నుంచి జమున వేగంగా నడక సాగింది.

దట్టంగా అల్లుకుంటున్న చీకట్లో సన్నని కాలిబాట దేవదారుచెట్లు మధ్య ఆశావరణం మెరిసింది ఆ కాలిబాటమీద ఒక స్త్రీ వంటరిగా నడవడం సాగ్రాప్రజలెవ్వరూ గమనించలేదు నిశ్శబ్దంగా, నిర్జీవంగా, తనకు తన పరిణామానికిసంబంధం లేనట్లు నడుస్తుంది ఆమె మెదడులో ఉన్మాదంగాని, విషాదంగాని, ఆశగాని, నిరాశగాని కనిపించడంలేదు జీవితం మృత్యువు ఒకే తీరుగా వున్నాయి ఆమెకు అర్థంగంచే శక్తిలేదు జీవితంలో అంతిమ ఘట్టాన్ని చూస్తున్నట్టు ఆ పర్వత శిఖరాల్లో నిబిడ నిశ్శబ్దత తాండవ మాడుతోంది రాబోయే తుఫానుకు సూచనగా ప్రకృతి స్తంభించి పోయింది

ఆ కాలిబాటమీద ఒక స్త్రీ నడవటం సాగ్రా ప్రజలెవరూ గుర్తించలేదు. కొన్నాళ్ళకుగాని ఘోరం కాటా దగ్గర ఒక స్త్రీ శవం వుందని ఎవరో అన్నారు ఆ శవంలో జమున పోలిక లున్నాయట ఒక గ్రామపెద్ద జమున ఆస్థిపాస్థులు స్వాధీనం చేసుకొని కుర్రాణ్ణి ఆదరించడానికి ఒప్పుకున్నాడు

మర్కల్

మహబూబ్‌నగరుజిల్లా మర్కల్‌లోని దుగోహరి గ్రంథాలయ వార్షికోత్సవం ఈ నెల 25వ తేదీన జరిగింది. గ్రంథాలయ అధ్యక్షులుగా శ్రీ ఎం కె మూర్తి, కార్యదర్శిగా శ్రీ కె లింగమూర్తి మరి ముగ్గురు సభ్యులుగా ఎన్నికయారు. అల్పాహారం విందు తర్వాత రాత్రి 'అవిద్య' అను నాటిక, "హరిజన విజయం" అను లుర్రకథలు ప్రదర్శింపబడ్డాయి.

సినిమా వార్తలు

విద్యాలయాల్లో ప్రదర్శించదగిన విద్యావిషయక చిత్రాలకు, శాస్త్రీయ చిత్రాలకు, ప్లాన్ పుస్తకాలకు సంబంధించిన కథావస్తువుగల చిత్రాలకు, ఉత్తమ సాహిత్యరచనల ఆధారంతో తీసిన చిత్రాలకు, సినిమాటోగ్రాఫ్ నిబంధనలు అనుసరించినట్టి పనిలేదని ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించింది ప్రదర్శకులు ప్రవేశరుసుం పెట్టుకోవచ్చుగాని, అది ప్రదర్శన ఖర్చులకు సరిపోయేటంత మాత్రమే ఉండాలని వివరించారు ప్రదర్శించిన చిత్రాలను రిజిస్టర్‌లో వ్రాయాలని ప్రకటించారు ప్రతి స్కూలు, కాలేజీలలో చలనచిత్ర ప్రదర్శన ఒక ప్రత్యేకాంశంగా తయారవడానికి ఇది దోహదం చేయగలదని భావించుతున్నాం.

చలనచిత్ర నిర్మాణానికి పర్మిట్లు

చలనచిత్ర నిర్మాణానికిలైసెన్సులు తీసుకోవాలని కొంతమంది సూచించారని, దానిని ప్రభుత్వం పరిశీలించుతోందని శ్రీ కే స్కార్ రాజ్యసభలో మాట్లాడుతూ తెలియజేశారు. ఇతర దేశీయులు మన దేశంలో చిత్రాలు తీయడానికి ఇపుడు అనుమతి అవసరంలేదని, దాని వలన వచ్చే చిక్కుల్ని తప్పుకోడానికి లైసెన్సు పద్ధతి అవసరమని కేస్కార్ వివరించారు.

ఈ లైసెన్సుల పద్ధతిని భారతీయ నిర్మాతలు పూర్తిగా ఆమోదించడం లేదు. భారత ప్రభుత్వ బహుమతి పొందిన మహారాష్ట్రి నిర్మాత ఆత్రే "ఇది నిర్మాతల స్వాతంత్ర్యాన్ని హరించుతుంది" అని అన్నారు

1954-55 లో సెన్సారయిన చిత్రాలు

1954-55లో సెన్సారయిన చిత్రాలీవిధంగా ఉన్నాయి.

	35 ఎమ్ మి	16 మి మీ
భారతదేశచిత్రాలు	672	46
ఇతరదేశ చిత్రాలు	966	700

పై సంఖ్యలలో పూర్తి చిత్రాలు, హ్రస్వచిత్రాలు కలసిన్నాయి ఇతర దేశాల హ్రస్వ చిత్రాల సంఖ్య పూర్తి చిత్రాలకంటే చాలాఎక్కువ 56 బ్రిటిష్, అమెరికన్ చిత్రాలను భారతదేశంలో ప్రదర్శించ రాదని ప్రభుత్వం నిషేధించింది అవన్నీ అబీతిసి, నేరాన్నీ ప్రోత్సహించే చిత్రాలే

ఉరిశిక్షపైన చలనచిత్రం

బ్రిటన్‌లో ఉరిశిక్షను రద్దుచేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది దానిపై పార్లమెంటులో చర్చకూడా జరిగింది అయితే యింతకుముందే ఈ సమస్యపై ఒకచిత్రం తీయబడింది "యూ డ్ టు దివైట్" అన్నది ఆ చిత్రం విడుదల ప్రేమతో ఒకరిని చంపిన యువతిగాథ ఈ చిత్రంలోని అంశం ఉరి తీయబోయేముందు జైలులో ఆమె అనుభవించిన తీవ్ర మానసిక పరిస్థితిని ఈ చిత్రంలో చిత్రించారట.

సినిమారాబడి తగ్గిపోతున్నదా?

సినిమా రాబడి తగ్గిపోతోందని, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ప్రదర్శకులు భావించుతున్నారు జనవరి ఫిబ్రవరి నెలలకన్నా ఈ నెలలో చాలా తగ్గిపోయిందని అనుకుంటున్నారు ఆహారధాన్యాల ధరలు పెరిగిపోవడంవల్ల, ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోవడంవల్ల ఈ తగ్గుదలకు కారణం అని భావించుతున్నారు 1954 లో కూడా ఇలాంటి పరిస్థితులే ఏర్పడిన విషయం పాఠకులకు విదితమే

ఇంగ్లీష్‌చలనచిత్ర నిర్మాణంపై విమర్శలు

బ్రిటిష్ చిత్రపరిశ్రమ నిర్మాణ చిత్రాన్ని టెక్నికలర్‌లో తీస్తూ విధానాన్ని కెంగారూ అనే బ్రిటిష్ పత్రికా విమర్శకుడు ఘాటుగా విమర్శించారు

స్టూడియో సామగ్రీ, సాంకేతిక నిపుణులను అభివృద్ధిపరచడానికన్నా, ఆఫీసులకోసం ఎక్కువ డబ్బు రాబట్టుకోవడంకన్నా అతడన్నాడు జోట్ డోర్ దృశ్యాలు తేలికగా లభ్యమైనవాటిని వాడుకోకుండా, ఇండోర్ దృశ్యాలకోసం ఎక్కువ ఖర్చు పెడుతున్నారని సహేతుకంగా విమర్శించాడు

యుద్ధకాలంలో చిందర వందరయిపోయిన ఇటలీ సారిత్రామిక వేత్తలు జోట్ డోర్ దృశ్యాలతో, తక్కువ ఖర్చుతో తమ పరిశ్రమను అభివృద్ధి చేసుకోగల్గారు బ్రిటిష్ చలనచిత్ర నిర్మాతలు వారి మార్గం అవలంబించాలని ఇతడు కోరాడు

అలాంటి పరిస్థితులలోనే, అట్టహాసాలతో కూడిన అమెరికా చిత్రాల పోటీని తట్టుకోడానికి ఇదే మార్గమని అతడన్నాడు.

పై విమర్శ బ్రిటిష్ చిత్రాలకే గాక మనకుకూడా వర్తించుతుంది కొద్ది మార్కెట్ మాత్రమేగల మనకు కూడా వర్తించుతుంది.

మద్రాసులో నిర్మాణశాఖ అమర్చుకున్న మన చలచిత్రనిర్మాతలుకూడా దీనిని పరిశీలించాలి ఆంధ్ర వాతావరణంకోసంనిర్మించే సెట్టులకు ఆంధ్ర నిర్మాతలు చాలాఖర్చుపెడుతున్నారు కనుక టెక్నీషియన్లను అభివృద్ధిపరచి, సాధనసామగ్రికి అధికంగా వ్యయపరచి టెక్నీషియన్లను జోట్ డోర్ దృశ్యాలకోసం ఆంధ్ర గ్రామప్రాంతాలకు పంపితే ఇంకా ఉత్తమ చిత్రాలను తీయవచ్చు ఇతర దుబారానుతగ్గించి, టెక్నీషియన్లను, సాధనసామగ్రిని పెంపొందించుకోడానికి నిర్మాతలు కృషిచేయాలి మన చలనచిత్ర పరిశ్రమ ఉన్న దృష్ట్యా పై ఇంగ్లీషు విమర్శకుని సలహాలను మన వారు కూడా గమనించాలి

ఫిలిమ్ ఫెడరేషన్ నూతన కార్యవర్గం

ఫిలిమ్ ఫెడరేషన్‌కు 1956-57 సంవత్సరానికి జాతీయగౌరవ నారాయణ్ అధ్యక్షులుగాను, యస్ చంద్ వాసన్, యం. బి ఖిల్మోరియాలు ఉపాధ్యక్షులుగాను ఎన్నుకోబడ్డారు ఈ ఫెడరేషన్ నూతన కార్యవర్గంలో మద్రాసునుంచి వాసన్, నాగిరెడ్డి, మెయ్యప్పన్, కె యస్ యన్ అయ్యంగార్, యస్. యం శ్రీరాములునాయుడు, సుందర్‌లాల్ నహతా, టి ఆళ్వధినారాయణ, జి యస్ తల్లన్, ఎ రామయ్య ఎన్నికయ్యారు.

కన్నడరవికి సన్మానం

సుప్రసిద్ధ కన్నడ రచయిత శ్రీ సి. కె వెంకట్రామయ్యను 'తెనాలిరామకృష్ణ" చిత్రాన్ని తీసిన బి యస్ రంగాగారు రంగుళూర్‌లో సన్మానించారు వెంకట్రామయ్యగారి కన్నడ నాటకాన్ని ఆధారం చేసుకొనే వీరా చిత్రాన్ని తయారుచేశారు. ఈ సందర్భంలో సముద్రాల రాఘవాచారగారుకూడా హాజరయ్యారు.

బి. యస్. రంగా కొత్త చిత్రాలు

బి. యస్ రంగా నిర్మిస్తున్న విక్రమ్ స్టూడియో పూర్తి గావచ్చింట ఉగాదిన అక్కడ రెండు చిత్రాలను ప్రారంభించుతారు ఒకటి కన్నడ, తెలుగులలో తీస్తారు. రెండవ చిత్రం "గృహలక్ష్మి" తెలుగు, తమిళాలలో తీస్తారు తెలుగు చిత్రానికి సముద్రాల కథ, పాటలు, మాటలు వ్రాస్తారు ఈ రెండూ పూర్తి అయ్యాకి "వాజీ"

భరణీవారి చింతామణిలో యస్. వి. రంగారావు

గ్రంథసమీక్ష

వినయాదిత్యుని పల్లిపాడు తామ్రశాసనము — వెల, 0-8-0

రచన శ్రీ గిడుగూరి రామకృష్ణశర్మ, ఆంధ్ర సారస్వత పరిషత్తు, అలంపూరుశాఖ ప్రచురణ.

చరిత్ర పరిశోధనకు, ప్రాచీన శాసనాలు ప్రధానమైన ఆధారం. శాసనాలను వెలికితీసి, వాటికి పసరుపూసి, నాటి లిపిని అధ్యయనంచేసి, లుప్త భాగాలను పూర్వాపర సందర్భాల ననుసరించి పూర్తిచేసి, శాసనభావాల్ని వివరించే పరిశోధకులు చరిత్ర రచన కవసరమైన ముడిసరుకును ఉత్పత్తి చేసే కృషీవలులు

వినయాదిత్యుడు, క్రీ. శ 680-696 సంవత్సరాల మధ్య, బాదామి రాజధానిగా పరిపాలించిన పశ్చిమ చాళుక్య వంశస్థుడు. ఇతని రాజ్యం తెలంగాణా, రాయలసీమలలోని పశ్చిమ భాగాలతోసహా కన్నడ మహారాష్ట్ర దేశాలకు పరిమితమై ఉండేది ప్రస్తుతశాసనం రాయదూరు జిల్లా, అలంపూరు తాలుకాలోని పల్లెపాడు ప్రాంతంలో ఒకగుడి భూమినిదున్నుతుండగా దొరకటపడింది మాధవస్వామి అను పండితునికి పల్లెపాడుగ్రామాన్ని వినయాదిత్యరాజు సర్వబాధా పరిహారంగా దానంచేసిన విషయం శాసనాంశం.

చరిత్ర పరిశోధనలో ప్రత్యేకశ్రద్ధ కలవారికి మాత్రమే కాని సాధారణ పాఠకులకు పైతం కుతూహలాన్ని, శ్రద్ధను కలిగించే విధంగా శ్రీరామకృష్ణశర్మగారు ఈ శాసనాన్ని ప్రచురించారు శాసనయొక్క చిత్రపటాలు కూడా ఉన్నాయి

బలరామమూర్తి.

♦ ♦ ♦

మారిసమనిషి

ప్రచురణ జనసాహితి, తెనాలి.

వెల రూ పాయి

శ్రీ గన్నిశెట్టి వెంకటేశ్వరరావు గారు మద్యపాన సమస్యపై రచించిన నాటకం ఇది. వారి తొలిప్రయత్నం. 'దాగ్' అనే హిందీ చిత్రం ఈనాటక రచనకు ప్రోత్సాహమిచ్చిందిట కూడా

చిత్రకారుడూ, విద్యాధికుడూ అయి నిరుద్యోగం, దారిద్ర్యంవల్ల కష్టాలు మర్చిపోడానికై త్రాగుడు కిలవాటుపడ్డ యువకుని జీవితం ఈ నాటకానికి కేంద్రం

మద్యపానంలాంటి చెడుఅలవాట్లు చట్టాలవల్లగాకి, ఆర్థిక, సాంఘిక పరిస్థితుల మార్పువలన పోతాయని రచయిత విశ్వాసం ఆ విశ్వాసాన్ని నిరూపించడానికే ఈ నాటకం వ్రాశామని "మనవి" (ఉపోద్ఘాతం)లో చెప్పుకొన్నారు కాని కథానాయకుని ఆర్థిక, సాంఘిక పరిస్థితులలో మార్పు నాటకంలో మనకు కన్పించదు లిల్లి మరణం, మిత్రుని ప్రబోధం వగైరా కారణాలవల్ల హృదయ పరివర్తనం జరుగుతుంది "ప్రతివాళ్ళూ ఇలాగే హృదయ పరివర్తన చెందితే, దేశం యంతయినా బాగుపడుతుంది" అని ఒక పాత్రచే మరో సందర్భంలో రచయిత చెప్పించడంవల్లకూడా, హృదయ పరివర్తనకే రచయిత ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్లు కన్పడుతుంది. ఏ కారణాలవల్ల హృదయపరివర్తన జరిగినా మంచిదే కాని అలాంటి పరివర్తనను చూపించే కారణాలు, సన్నివేశాలు నమ్మింపజేసేవిగా లేవీ నాటకంలో ఈ నాటకంలోని ఇతి వృత్తానికి సజీవ సంబంధం గలవారు గోపి, రంగనాథం, రంగడు, రామచంద్రయ్య, శాంతమ్మ, లక్ష్మి మాత్రమే రావు ఆఖరు ప్రేక్షకంలో హఠాత్తుగా ప్రత్యక్షమౌతాడు ఈశ్వర్ పాత్రను కావాలని ప్రవేశపెట్టినట్లు ఉంది మరుకూడా ఉపదేశాలు చేయడానికే ఉన్నట్లుంది. తక్కిన పాత్రలలో కూడా కొన్ని చుట్టపు చూపుగావచ్చినట్లుంటాయి

దారిద్ర్యం, ఆ దారిద్ర్యాన్ని మరిచిపోడానికి చేసుకొన్న దురలవాట్లు ఫలితంగా తాను ప్రేమించిన స్త్రీ అర్థాంగి కాకుండాపోయే ప్రమాదమూ- ఇలాంటి ఘర్షణలతో కూడిన జీవితచిత్రాన్ని రచయిత ఎన్నుకోటం మంచిదే. కాని సన్నివేశాలుకల్పించుకోడంలోను, సన్నివేశాలకు, తగు పాత్రలను ఎన్నుకోడంలోను పాత్రలకు లిగిన సంభాషణలు వ్రాయడంలోను రచయిత ఇంకా జాగ్రత్త వహించాలి. ఇందుకు ఒక ఉదాహరణ, రెండవరంగంలో త్రాగిన గోపి, రంగడితో మాటాడిన మాటలు త్రాగుబోతుమాటల్లా వుంటాయి. కాని తల్లి వద్దమాత్రం పెద్ద ఉపన్యాసాలు ఇచ్చేస్తారు, సభలో ఉపన్యాసాలు మాటాడుతాడు.

తనకు ఏర్పడిన కష్టాలకూ, దుగలవాళ్లకు కమిలిపోయి మరణించే స్థితిలో శాంత లక్ష్మిని పాట పాడమనడం కూడా ఇలాంటిదే

తొలి ప్రయత్నం కావడంవలన జరిగిన ఇలాంటి లోపాలను రచయిత ఇకముందు సవరించు కొంటారని, భాషా విషయంలో కూడా శ్రద్ధ వహించుతారని, ఆశిస్తున్నాను తగిన అధ్యయనం, శ్రమ చేస్తే మంచి నాటకకర్తగా రాణించడానికి రచయితకు అవకాశాలున్నాయి.

— వేం. రా.

గులాబీతోట-పండ్లతోట

సంస్కృతానికి భర్తృహరిలాగ తెలుగుకు వేమన్నలాగ, కన్నడానికి సర్వజ్ఞునిలాగ తమిళానికి తిరువళ్లువరులాగ పారసికానికి పరమారాధ్య కవి షేక్ సాదీ

వేమన్న, భర్తృహరి మున్నగువారు తమ తమ సుభాషితాలను చిన్న చిన్న పద్యాలలో పెట్టారు కాని షేక్ సాదీవాటిని చిన్న చిన్న కథల్లో అందులోనూ - సమకాలీన లోకవృత్తంలో పొదిగాడు. కాగా ఆకథా కథనంలోని ప్రతిపద్యమూ కూడా సుభాషితమే.

పారసీకంలో అక్షరాభ్యాసానంతరం ఆరంభించే ఆదికావ్యాలు సాదీ కావ్యాలే అలాగే తలలు పండిన జిజ్ఞాసువులు అధ్యయనంచేసేవి కూడా ఆయన కావ్యాలే అదే సాదీ కావ్యాలలోని విశిష్టత. అందుకనే ఆయన ఆబాలగోపాలానికీ ఆరాధ్యకవి

సాదీ ఒకదరగేసి, అంటే దేశద్రిమ్మరి సన్యాసి జ్ఞానార్జనకోసం ఆయన అనేక దేశాలు తిరిగాడు ఎందరో పండితులతో సెయ్యం నెరపాడు. ఆ దేశాటనం వల్లా, పండితమైత్రివల్లా కలిగిన అనుభవాలను ఆయన గులిస్తాన్, బోస్తాన్ అనే రెండు గ్రంథాలుగా గ్రథయించాడు

వీటినే గులాబితోట, పండ్లతోట అనే పేరుతో కవికోకిల దువ్వూరి రామిరెడ్డిగారు తెలుగులోకి అనువదించారు

రామిరెడ్డిగారు స్వయంగా పారసీ నేర్చిన పండితుడు అందుకని మూలంలోని మెరుగులూ, తీయందనమూ మధ్య మరొకి భాషామధ్యలో చేయకుండానే నేరుగా తెలుగులోకి ప్రవహించాయి

గులిస్తాన్ అంటే పూలతోట దీనికి రామిరెడ్డిగారు గులాబీతోట అని పేరు పెట్టారు ఇందులో పాదుషాల ప్రవర్తన, దరిదేసుల శీలం, పెద్దవాళ్ల కిగలాభం, ప్రేమ-యౌవనాలు, వార్ధక్య-దౌర్బల్యాలు, విద్యా ప్రయోజనాలు, సాంఘిక ధర్మాలు, మున్నగువాటిమీద సుభాషితాలున్నాయి ఇవి భర్తృహరి విద్వత్పద్ధతి, మూర్ఖపద్ధతి మున్నగువాటిలా వుంటాయి రామిరెడ్డిగారు దీన్ని చంపూ కావ్యంగా అనువదించారు కాగా దీనిలో పద్యభాగం కన్న గద్యభాగం హెచ్చు

బోస్తాన్ అనువాదం పండ్లతోట బోస్తాన్ అంటే "పరిమళ నిలయం"మని అర్థం. సాదీకవి తన లోకానుభవ మధుర ఫలాలను దీనిద్వారా అందించాడు కాబట్టి దీనికి రామిరెడ్డిగారు పండ్లతోట అని పేరు పెట్టారేమో! కాని మనదురదృష్టవశాత్తు ఈగ్రంథం అసంపూర్ణంగానే వుండిపోయింది

పండ్లతోటపూర్తిగా నీతిశాస్త్రం రాజనీతి, పౌరనీతి మరియాలను ఇందులో సాదీకవి బోధిస్తాడు రామిరెడ్డిగారు దీన్ని పూర్తిగా ద్విపదలో అనువదించారు

ముస్లిం మేధావులైన సూఫీల తత్వజ్ఞాన, సాంఘిక దృక్పథం ఎలా వుండేవో తెలుసుకొనడానికి సాదీ గులిస్తాన్, బోస్తానులు కరదీపికలాంటివి. వీటిని తెలుగువారికి అందించిన రామిరెడ్డిగారు చిరస్మరణీయులు

రామిరెడ్డిగారు ఈ గ్రంథాలలో అనేక పారసీ పదాలను వాడారు దరిదాసిలాంటి నలిగిన పదాలనే కాకుండా బోసా, తోషా (ముద్దు-భోజనం) లాంటి కొత్త పదాలను కూడావాడారు అరబీకాక్షుల్లు పురాణేతిహాసాలకు సంబంధించిన అనేక విషయాలు సాంకేతికంగా గ్రంథం నిండా కానవస్తాయి ప్రకాశకులు వాటికి వివరణ ఇచ్చివుంటే ఆంధ్ర సాహిత్యానికి ఈ గ్రంథాలు మరింత వన్నెతెచ్చి వుండేవి.

గులాబీతోట: డెమ్మీ 308 పుటలు, వెల మూడున్నర రూపాయలు.

పండ్లతోట: క్రౌన్ 300 పుటలు, వెల మూడున్నర రూపాయలు.

ప్రాప్తిస్థానం — కవికోకిల గ్రంథావళి, పెమ్మారెడ్డిపాలెం, యల్లయపాలెం పోస్టు, నెల్లూరు జిల్లా.

— కృష్ణమూర్తి

స్వీకారం

ప్రతాపరుద్రీయం

(నవల)

రచయిత

పొన్నలూరి రాధాకృష్ణమూర్తి

వెల సాధారణ ప్రతి రు 2-4-0

మేలుప్రతి 2-12-0

ప్రతులకు విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2

★

మహాబోధి

(పద్యకావ్యం)

రచయిత శ్రీ దాశరథి

పుటలు 56 వెల రూపాయి

ప్రాప్తిస్థానం ఆంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్ బజార్, హైద్రాబాదు

★

గోపిల్లారాక్షసి

(1, 2 భాగాలు)

రచన శ్రీ ముక్కామల

వెల ఒక్కొక భాగంఅర్ధరూపాయి

తమాషాక్లబ్

రచన శ్రీ ముక్కామల

వెల రు 0-8-0

ప్రతులకు

ఆంధ్రరత్న బుక్‌డిపో

తెనాలి, అని వ్రాయాలి

★

దుర్మతినామ సంవత్సర గంటల పంచాంగము

పంచాంగకర్త

శ్రీ చల్లా వెంకటాచలపతిసిద్ధాంతి

వెల రు 0—4—0

ఆంధ్రరత్న బుక్ డిపో,

మారీసుపేట, తెనాలి

★

ఆంధ్రవాణి

[మాసపత్రిక]

వెల రు 0—8—0

పిల్లల రాజ్యాంగం

(5 వ పేజీ తరువాయి)

'అయితే మమ్మల్నేం చేస్తారు మీరు ?' ముసలివాళ్ళు మూలుగుతూ అన్నారు

నల్ల పసిణమ్మాయి తెల్ల పసిణమ్మాయికేసి చూసింది

కలువపూల వేదికనుంచి న్యాయమూర్తి యిలా చెప్పింది

'వృద్ధశిశు సంరక్షణాలయాలు కట్టిస్తాం ఏటా మిమ్మల్ని పుచితింగా దేశాలు, పూళ్ళు, పల్లెలూ త్రిప్పుతాం మీకు ప్రత్యేకంగా వైద్యసదుపాయం, పుస్తకాలు, పత్రికలూ అన్నియిస్తాం మీచేత తేలికైనపనులు చేయిస్తాం. ముసలివాళ్ళూ, పసివాళ్ళనూకూడా సమానంగా చూడ్డమే మా రాజ్యాంగ పరమలక్ష్యం' బోసినోళ్ళు నవ్వాయి ముడుతలుపడ్డ ముఖాలు విప్పారాయి. వృద్ధహస్తాలు మీ రెప్పలూ చల్లగా వుండాలనే మేము కోరేది అంటూ దీవనలు జల్లాయి.

[ఇంకా వుంది.]

మీకు తెలుసా?

జపానులో నిరుద్యోగం

1955 జనవరితో పోల్చిచూస్తే ఈ యేడు నవంబరికి జపానులో లక్షా పది వేలమంది నిరుద్యోగులు పెరిగారు. గత సంవత్సరం డిసెంబరు కిన్నా ఇప్పుడు ఉద్యోగులసంఖ్య 100 కి 4½ దాపున తగ్గిపోయింది ఇదేకాలంలో వ్యవసాయంలోను, కలపపరిశ్రమలోను ఉద్యోగుల సంఖ్య 15 లక్షల 10 వేల మంటక తగ్గిపోయింది.

ఈ లెక్కలన్నీ ప్రధాని ఆధ్యర్యాన ఉండే కార్యాలయం వారే ప్రకటించారు

కొలంబియాలో హత్యాకాండ

కొలంబియా ప్రభుత్వానికి, పెద్ద భూస్వాములకు వ్యతిరేకంగా కొలంబియా ప్రజలు పోరాటం సాగించుతున్నారు. ప్రభుత్వం, పైనికులను, టాంకులను, విమానాలనుఉపయోగించి అణచివేస్తోంది "జస్టిసియా" అనే పత్రిక కథనం ప్రకారం 1953 నుండి 50 వేలమంది చనిపోయారు. 2 మిలియన్ మంది రాజకీయ ఖైదీలు కాన్‌సెంట్రేషన్ క్యాంపుల్లో వున్నారు.

పెద్దల విద్యావిషయక సచిత్ర మాసపత్రిక

సంపాదకులు

శ్రీ యన్. శ్రీకరం

ఆంధ్ర భాషా ప్రచారసమితి,

కోయిలకుంట్ల, కర్నూలుజిల్లా

BOOKS ON POLITICS AND PHILOSOPHY

	Rs	As
HISTORY OF THE COMMUNIST P